గంటి రమాదేవి



# చెంప చెళ్ళుమంది-మళ్ళీ



యోగి చెంప 'చెళ్' మంది. కళ్ళు బైర్లుకమ్మాయి. చటుక్కున కళ్ళల్లో చుక్కలుదయించాయి. అంతలోనే పుటుక్కున తెగి రాలిపోయాయి. ఓ మెరుపు. తర్వాత అంతా చీకటి. కొంత సేపటికి ఎదురుగా నిప్పులు కక్కుతున్న అరుణ శ్యామల ముఖం మసగ మసగ్గా కనపడ్డం మొదలయింది.

"బ్రూట్. ఎవరనుకుంటున్నావురా నన్ను. నిప్పు నిప్పురా. నీలాటి చెదపురుగులు ముట్టుకుంటే 'ఛప్'మని పేలిపోతారు. రాస్కెల్!" చెప్పులు చప్పుడు చేసుకుంటూ స్ప్రింగ్ డోర్ తెరుచుకుని వెళ్ళబోయినది ఆగి అంది.

"ఇకనైనా బుద్ధి తెచ్చుకో ఉద్యోగానికొచ్చిన ఆడపిల్ల పంటిమీద చెయివెయ్యకు."

యోగికి పూర్వజ్ఞానం మళ్ళీ వచ్చేసింది. బాధ మరుగయి కోపం పెరిగిపోయింది.

"ఆఫ్టరాల్ ఒక నిరుద్యోగ ఆడది (తప్పేదు సమాసం అని యోగికి తట్టలేదు) ఆఫీసర్ని అయిన నన్ను కొట్టడమూ? తిట్టడమూ? వార్నింగులు ఇవ్వడమూనా? ఉద్యోగం కోసం వచ్చినప్పుడు ఎంత వినయ విధేయత! బీదదాన్నంది. ముసలి తండ్రి తల్లీ (ఎవరికైనా తనకన్నా పెదుచు తల్లి తండ్రులుంటారా!) బోల్డు మంది చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూ అంది. తిండికి కష్టంగా వుంది అంది. మీరేం చెప్పినా చేస్తానంది. ఆ ధైర్యంతోనే కదా చెయ్యివేస్తే. అరుణ శ్యామల అందగత్తె. కనుముక్కు తీరు, నునుపైన చేతులూ, మెడ, జాకెట్టుకు చీరకు మధ్య పాలరాయిలా నున్నగా వున్న "బఫర్ జోన్" (పోర్క్ షాపు ప్రభాకరం దాన్ని 'నో మాన్స్ లాండ్' అంటాడు) అది చూసే ఆ ఉన్న ఉద్యోగం అరుణ శ్యామలకివ్వడానికి వప్పుకుంట.."

"యూ డెవిల్... నాతో పెట్టుకుని పొరబాటు చేసావ్? నీ అంతు చూస్తాను. నా కాళ్ళమీద పడేట్టు చేసుకుంటాను లేకపోతే నా పేరు ఎస్.బి.యోగి కానేకాదు..

అప్పటికే అరుణ శ్యామల వెళ్ళిపోయింది.

తలుపు తెరుచుకుని పోర్క్ షాప్ ప్రభాకరం వచ్చాడు. క్షణంలో ముఖం ప్రసన్నంగా మార్చుకున్నాడు యోగి.

"రావోయ్ ప్రభాకరం. ఎలా వున్నాయ్ పందులు"

"ఏదో నీలాటి వారి దయ..."

"నాలాటి వారి దయా!" నవ్వు తెచ్చుకుని అన్నాడు.

"అవును... నీలాటి వారు తినబట్టే కదా... నా వ్యాపారం ఇలా వుంది."

"ఛి ఛీ.... నీ బుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు. అందుకే గోవర్ధన్ లాడ్జ్ గోపాలం నిన్ను పందుల ప్రభాకరం అంటాడు."

"ఆ.. అవును నీ ఎస్.బి కీ ఓ పేరు పెట్టాడు. నీకు తగ్గపేరు...

"ఎస్.బీ కి పేరు పెట్టాడా?" అని పెళ్ళున నవ్వి అది నే పుట్టినప్పుడు మా నాన్నే పెట్టాడు. శివరాత్రి నాడు ముమ్మిడారం బాలయోగి దర్శనం చేసుకున్నాక పుట్టానట. అందుకే శివబాలయోగి అని పెట్టాడు..."

"పేరొకటే, బుద్ధొకటే అని నిరూపిస్తూ, నువ్వు భోగిలా తయారయ్యావ్?..."

"అదీ నా లక్. మంచి జీర్ణశక్తి, శరీరంలో చేవ బలం..." యోగి మాటలు తుంచేస్తూ అన్నాడు ప్రభాకరం.

"పలుకుబడీ... హోదా... చేతులో ఉద్యోగాలు. ఉద్యోగానికో అమ్మాయి బలి... లే పోతే వెలి...

"సర్లే విషయం చెప్పు గోవర్ధన్ లాడ్జ్ గోపాలం వద్ద కొత్త సరుకేమైనా వచ్చిందా?"

"నా కెలా తెలుస్తుంది. నేను మాస పత్రికలాటి వాడిని. నెలకోసారి వెదుతూంటా... నువ్వా దినపత్రికలాటి వాడివి. మార్నింగ్ ఎడిషన్. ఈవినింగ్ ఎడిషన్ స్పెషల్ సప్లిమెంట్స్... అది సర్లే... నాకు తెలిసిన కొండదొర కనపడ్డాడు. 'ఊపిలే' అన్న మందు ఓటుందిట. బాగా ఆకలి పుడుతుందిట.. ఆకలి తగ్గితే 'ఊపిలే' వాడితే బాగా ఆకలిపుడుతుందిట.

"ఆకలి నాకు బాగానే ఉంది..."

"ఆ ఆకలి కాదు... ఆ.... ఆకలి"

"ఓ అదా— ఆ... ఆకలికీ లోటులేదు— ఇంతకీ ఊపిలే అంటే?"

"అడగలేదు..."

"సరే! గోవర్ధన్ లాడ్జ్ గోపాలం ఏదో పేరెట్టాడన్నావ్ ఏమిటదీ?"

"ఎస్.బీ కా? స్టడ్ బుల్ట... అదలా వుంచు ఇందాక ఓ అమ్మాయి విసురుగా బయటకు పోతోంది. ఏమైనా బెడిసిందా?..."

"ఆ... అదేం లేదు..." తబ్బిబ్బవుతూ అన్నాడు యోగి.

"మిస్టర్ స్టబుల్ యోగీ! నాకు చెప్పకు అంతుచూస్తానని... ఏదేదో అని అరిచిన అరుపులు విన్నా"

"విన్నావా?" నీరసంగా అన్నాడు యోగి. "అయితే విను...

"ఉద్యోగం కావాలని అడిగింది. పొంకంగా వుందికదా అని ఆశపడ్డా. చూచాయగా చెప్పా నాకు కావలసినది, అందరికీ చెప్పినట్టే అర్థం చేసుకున్నట్టు కనబడింది. మనిషి క్లాస్‌వన్ అనుకో. గోపాలం లాడ్జ్ సరుకు లాంటిది కాదు. ఓ చేత్తో ఆర్డరిచ్చి ఇంకో చేత్తో ముచ్చటపడ్డాను. ఈడ్చి కొట్టింది..."

"ప్చ్... ప్చ్.. ఓ సారిలాగే బెదుస్తూ వుంటుంది. ఏదో ప్రతిజ్ఞ చేసావ్. ఆ ప్రయత్నం ఏమైనా చేస్తావా?"

టైమ్ వేస్ట్. లోకంలో అందమైన పూలు చాలా వున్నాయి. వూరికే బెదిరించానంతే. కాని ఈ పూవుని— చిక్కలేదు కాబట్టి— బాగా గుర్తుంచుకుంటూ...

"ఊపిలే కావాలంటే చెప్పు..."

"ఇంతకీ ఏమిటది?"

"ఏమో! తెలీదని చెప్పానుగా. కావాలంటే చెప్పు అడిగి తెస్తా..."

"అక్కర్లేదు కాని పేరు పూర్తిగా తెలుసుకో ఈసారి"

* * * *

దినపత్రిక సీనియారిటీ పెరిగి వారపత్రికయినట్టు శివబాలయోగికి సీనియారిటీ పెరగడంతో గోపాలలాడ్జ్‌కి వారానికి ఓసారి వెళ్ళడం మొదలు పెట్టాడు. న్యూస్ ప్రింటు దొరక్క వారపత్రిక మాసపత్రికయినట్టు కొద్ది కాలంలోనే ఎస్.బి.యోగి నీరసపడి 'మాసవ్రతం' పట్టాడు. అప్పుడు పోర్క్ షాపు ప్రభాకరం చెప్పిన 'ఊపిలే' గుర్తుకొచ్చింది. అడగడానికి అభిమానం అడ్డం వచ్చింది. ఓ రోజు గోవర్ధన్ లాడ్జ్ గోపాలం యోగిని

**అరుణ శ్యామల యోగి ఇంటికి వచ్చింది. యోగి కాళ్ళ మీదపడి మొక్కింది. ఆశ్చర్యంతోనూ, అబ్బురపాటు తోను స్థాణువైపోయాడు యోగి. అరుణ శ్యామల ఒకప్పుడు చెప్పుతో కొట్టిన మనిషి — కాళ్ళు పట్టుకుంది**

వెళాకోళం పట్టించాడు.

"ఏవోయ్ యోగీ. పూర్వం స్టడ్ బుల్ లా వుండే వాడివి... ఇప్పుడు ఇలా అయ్యేవేం?"

"ఎలా అయ్యాను..."

"సిక్ బుల్ లా"

యోగి నీరసం హోదా విలోమ నిష్పత్తి పెరిగాయి. యోగి హోదా పెరిగి అధికారం ఎక్కువైంది. హోదా అనుభవించే శక్తి తగ్గింది. పోర్క్‌షాపు ప్రభాకరాన్ని 'ఊపిలే' కావాలని అడిగాడు ఒకరోజు.

దగ్గుమందు సీసాలో చింతపండు పచ్చడిలా వుందది. మురుగు కంపు.

"ఇది రోజూ తిన్నావంటే మళ్ళీ ఎస్.బి.యోగి వవుతావ్." అని హామీ ఇచ్చాడు.

ముక్కు మూసుకుని రెండు వెంచాలు తిన్నాడు. డోకు వచ్చినట్టయింది.

మందుతిన్న మూడోరోజునుంచి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఆ ఆకలి పూర్తిగా నశించింది.

అలాటప్పుడు.

అరుణశ్యామల యోగి ఇంటికి వచ్చింది.



త్వరలో
శ్రీరంగం
అద్భుత సృష్టి
పాపా పాపా
చావెప్పుడమ్మా

యోగి కాళ్ళ మీదపడి మ్రొక్కింది.

ఆశ్చర్యంతో, అబ్బురపాటుతోనూ స్థాణువైపోయాడు యోగి.

అరుణ శ్యామల— ఒకప్పుడు చెప్పుతో కొట్టిన మనిషి— కాళ్ళు పట్టుకుంది ఇప్పుడు.

''నన్ను క్షమించండి... మీరు నా కెంతో మేలు చేశారు?'' అంది గద్గద స్వరంతో.

నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు యోగి.

దగ్గరగా వచ్చింది అరుణ శ్యామల. మధురమైన సువాసన ఆమె శరీరం నుండి ఉన్నతమైన ఆ అవయవాలు మొహానికి దగ్గరగా వలికి ముడుచుకున్నట్టు ముడుచుకున్నాడు యోగి.

పరిశీలనగా చూసింది అరుణ శ్యామల.

''ఊపిలే గాని ...న్నారా?'' అడిగింది.

షాక్ తిన్నట్టు ... బోయాడు యోగి.

''ఆరేళ్ళ క్రితం మనిషేనా మీరు. అప్పుడు కావాలన్నారు. నేనే చీదరించుకున్నాను. ఇప్పుడు వచ్చాను ఋణం తీర్చుకోవడానికి.''

''ఊపిలే తిన్నాను. అదేమి...?'' మెల్లిగా అడిగాడు యోగి.

''ఊర పిచ్చుకల లేహ్యం. మీలాటి వాళ్ళు ...డో అప్పుడు అది తింటారు, ఆశత కాని ప్...''

అరుణ శ్యామల వచ్చినప్పటి నుండి ఒకటడగాలనుకున్నాడు. ''తనేం చేశాడని ఋణం, కృతజ్ఞత అంటోంది?'' అదే అడిగాడు.

అరుణ శ్యామల నవ్వి చెప్పింది.

''ఆరోజు మీరు జ్ఞానోపదేశం చేశారు. ఎవరి కున్న శక్తిని బట్టి, చదువునుబట్టి, డబ్బునుబట్టి వాళ్ళు వ్యాపారం చేస్తారు. నాకున్న 'పెట్టుబడి' నేను గుర్తించలేదు. తర్వాత జ్ఞానోదయమైంది. నా 'పెట్టుబడి' తో నేనెంతో వృద్ధిలోకి వచ్చాను. మా కుటుంబం సుఖంగా వుంది. మీరు అందరిలాటి మంచివారై వుంటే ఏ మూలో ఫైళ్ళు చూసుకుంటూ చాలీ చాలని జీతంతో వాడిన మొగ్గలా అయివుండే దాన్ని. ఇప్పుడో... నాకో చిన్న ఇల్లుంది. బ్యాంకులో డబ్బుంది. ఇంట్లో లగ్జరీస్ అన్నీ ఉన్నాయి.''

యోగి ఆమెకేసి జాలిగా చూసాడు.

''తరంగం లాటి ఈ భావం ఎంతో కాలం వుండదమ్మా. తరంగం విరిగి పడుతుంది. నీటిలో కలిసిపోతుంది...''

''అమ్మా'' అని సంబోధనతో వులిక్కిపడింది అరుణశ్యామల.

''విరిగిపడ్డ తరంగానికి జ్ఞానోదయం అవుతుందో లేదో కాని, మిడిసిపడి పడ్డ మనిషికి అవుతుంది... అప్పుడు నే చెప్పింది విని బాగుపడ్డానన్నావ్? ఇప్పుడు నే చెబుతున్నా... ఈ వ్యాపారం మానుకో... మంచి నడవడి నేర్చుకో. ఈ శరీరం, యువ్వనం శాశ్వతం కావు. గుర్తుం...''

యోగిమాట పూర్తి చెయ్యలేదు. అరుణశ్యామల కళ్ళు అగ్నిగోళాల్లా అయ్యాయి.

కళ్ళు బైర్లు కమ్మాయి యోగికి.

చుక్కలు. కళ్ళముందు.

యోగి చెంప ''ఫెళ్'' మంది— మళ్ళీ *